# పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం

## బాచుపల్లి, హైదరాబాద్

## పిహెచ్.డి.ప్రవేశ ప్రకటన – 2023-24

2023-24 విద్యా సంవత్సరానికి విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ, బాచుపల్లి ప్రాంగణం ద్వారా పిహెచ్.డి ప్రోగ్రాం తెలుగులో ప్రవేశాలు పొందగోరే వారు, తమ దరఖాస్తులను తేది:31.01.2025 నుండి 10.2.2025 సాయంత్రం 4.00 గంటలలోగా విద్యాత్మక విభాగం, బాచుపల్లి నుండి రూ. 1,000/-లకు రిజిస్ట్రార్, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు పేరున డి.డి. సమర్పించి, దరఖాస్తులను పొందవలసివుంది. పూర్తి చేసిన దరఖాస్తులను తేది:10.2.2025 సాయంత్రం 4.00 గంటలలోగా విద్యాత్మక విభాగంలో సమర్పించవలసివుంటుంది.

పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నం.8309025373.

**ఆచార్య కోట్ల హనుమంతరావు**

రిజిస్ట్రార్

**పిహెచ్.డి. ప్రోగ్రాంలో ప్రవేశానికి సంబంధించిన మార్గదర్శకాలు:-**

4 ఏళ్ళు / 8 సెమిస్టర్ల బ్యాచిలర్ డిగ్రీ తరవాత (4 ఏళ్ళు / 8 సెమిస్టర్ల బ్యాచులర్ డిగ్రీ చేసిన అభ్యర్థికి ప్రవేశానికి కనీసం 75 శాతం మార్కులు గాని, గ్రేడింగ్ వ్యవస్థ ఉంటే తత్సమానమైన గ్రేడుగాని ఉండాలి. ఎస్.సి/ఎస్.టి/ ఒ. బి.సి.(Non-creamy layer)/దివ్యాంగులు/ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 5 శాతం మార్కుల సడలింపు గాని, దానికి సమానమైన గ్రేడును అనుమతించడం గాని జరుగుతుంది. ఇతర కేటగిరీల అభ్యర్థులను ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయం నిర్ణయం ప్రకారం సడలింపు ఉంటుంది .) ఒక ఏడాది / 2 సెమిస్టర్ల మాస్టరు డిగ్రీ ప్రోగ్రాంను పూర్తి చేసినవారు లేదా 3 ఏళ్ళు బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసిన తరవాత రెండు (2) ఏళ్ళు /4 సెమిస్టర్ల మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసినవారు లేదా స్టాట్యుటరీ రెగ్యులేటరీ బాడీ ప్రకటించిన మాస్టర్స్ డిగ్రీకి సమానమైన అర్హతలున్నవారు, మొత్తం మీద 55 శాతం మార్కులు గాని, గ్రేడింగ్ వ్యవస్థ ఉన్నచోట దానికి సమానమైన గ్రేడ్ పాయింట్ ఉన్నవారు గాని, విదేశీ విద్యాసంస్థలో సమానమైన అర్హత ఉండి, దేశంలో చట్ట ప్రకారం నిర్మితమైన సంస్థ ద్వారా గుర్తించబడి, ఆమోదించబడిన స్టాట్యుటరీ అథారిటీ గల అక్రెడిటేషన్ ఏజెన్సీ ద్వారా గుర్తించబడిన డిగ్రీ ఉన్న వారు అర్హులు.

ఎస్.సి /ఎస్.టి/ఒ.బి.సి.(Non-creamy layer)/దివ్యాంగులు/ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి (EWS) 5 శాతం మార్కుల సడలింపు ఉంటుంది. లేదా దానికి సమానమైన గ్రేడును అనుమతించడం జరుగుతుంది. ఇతర కేటగిరీల అభ్యర్థులకు ఎప్పటికప్పుడు కమిషన్ నిర్ణయం ప్రకారం సడలింపు ఉంటుంది.

ఎం.ఫిల్ ప్రోగ్రాంను కనీసం 55 శాతం మార్కులతో పూర్తిచేసిన వారు గాని, గ్రేడింగు వ్యవస్థలో తత్సమాన గ్రేడు పాయింట్లను పొందినవారు గాని, విదేశీ విద్యా సంస్థలో సమానమైన అర్హత ఉండి దేశంలో చట్ట ప్రకారం నిర్మితమైన సంస్థ ద్వారా గుర్తించబడి, ఆమోదించబడిన స్టాట్యుటరీ అథారిటీ గల అక్రెడిటేషన్ ఏజెన్సీ ద్వారా గుర్తించబడిన డిగ్రీ ఉన్నవారు గాని పిహెచ్.డి.లో ప్రవేశానికి అర్హులు.

ఎస్.సి/ఎస్.టి/ ఒ.బి.సి.(Non-creamy layer)/దివ్యాంగులు/ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 5 శాతం మార్కుల సడలింపు గాని, దానికి సమానమైన గ్రేడును అనుమతించడం గాని జరుగుతుంది. ఇతర కేటగిరీల అభ్యర్థులను ఎప్పటికప్పుడు కమిషన్ నిర్ణయం ప్రకారం సడలింపు ఉంటుంది.

(i) ప్రవేశ పరీక్ష సిలబస్ 50 శాతం రిసెర్చి మెథడాలజీకి, 50 శాతం సంబంధిత సబ్జెక్టుకు సంబంధించి ఉంటుంది. ప్రవేశ పరీక్షలో 50 శాతం మార్కులు పొందిన వారు ఇంటర్వ్యూకు అర్హులు.

(ii) ఎస్.సి /ఎస్.టి/ఒ.బి.సి. (Non-creamylayer) / దివ్యాంగులు/ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి 5 శాతం మార్కుల సడలింపు ఉంటుంది. ఇతర కేటగిరీల అభ్యర్థులను ఎప్పటికప్పుడు విశ్వవిద్యాలయం నిర్ణయం ప్రకారం సడలింపు ఉంటుంది.

(iii) అందుబాటులో ఉన్న పిహెచ్.డి. సీట్ల సంఖ్యను బట్టి అర్హులైన అభ్యర్థులను ఇంటర్వ్యూకు పిలవడం జరుగుతుంది.

(iv) విశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 70 శాతం, ఇంటర్వ్యూకు 30 శాతం (పరిశోధన ప్రతిపాదన 10 శాతం మరియు మౌఖిక పరీక్ష performance 20 శాతం) వెయిటేజిగాఉంటుంది.